క్లుప్తంగా

శతచండీ యాగం



ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో దివంగత టీడీపీ సీనియర్ నాయకుడు బోయినపల్లి రామారావు కొడుకు శ్రీధర్ రావు మూడ్రోజులుగా శతచండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు యాగానికి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. యాగంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



ధర్మసాగర్ (వేలేరు) : వేలేరు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మండల రమేష్, ప్రధాన కార్యదర్శిగా గజ్జెలి రాజు, కోశాధికారిగా దొంత లక్ష్మీనారాయణ, ముఖ్య సలహాదార్లుగా బిల్లా వెంకటేశ్వర్లు, గజ్జెల్లి కుమారస్వామి ఎన్నికయ్యారు. అలాగే జిల్లా బాధ్యులుగా కూరపాటి రమేష్, బిల్ల యాదగిరి, జిల్లా ప్రచార కార్యకర్తగా కూరపాటి రమేష్‌లను నియమించారు. అనంతరం కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

చెరువుల్లో అక్రమ తవ్వకాలు

ఆత్మకూరు : మండలంలోని కటాక్షపూర్‌లోని, ఇతర ప్రాంతాల్లోని చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం తెలిపారు. కటాక్షపూర్ చెరువులో మట్టి తవ్వకాలను ఆయన ఆధ్వర్యంలోని బృందం గురువారం సందర్శించి పరిశీలించింది. అనంతరం సదానందం మాట్లాడారు. మండలంలోని చెరువుల్లో అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారని చెప్పారు. జిల్లాస్థాయి అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌టీఐ కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన బంగారు మల్లయ్య (53) వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మల్లయ్య అనారోగ్య బాధలు తాళలేక గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అతడి కుటుంబీకులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పారు. మల్లయ్య పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. సీఐ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎలైట్ స్కూల్‌లో స్నాతకోత్సవం

హన్మకొండ: హనుమకొండలోని ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా వారికి స్కూల్ చైర్మన్ మాదుగుల రాజిరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ మాదుగుల హరితారెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

మతసామరస్యానికి ప్రతీక

ఖిలా వరంగల్: శాంతి, మత సామరస్యానికి నిదర్శనం రంజాన్ మాసంలోని ఉపవాస దీక్ష అని దూపకుంట మాజీ సర్పంచ్ మండ కిషన్, ఈద్గా మసీద్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఖిలా వరంగల్ ఈద్గా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, పాషా, ఎండీ.హుస్సేన్ అలీ, సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ జిల్లా గ్రంథాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రీడింగ్స్ ప్యాడ్‌లను గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు అందజేశారు. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు.

సైబర్ నేరాలపై జాగ్రత్త

మడికొండ: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ వేణు అన్నారు. పోలీసు కళాజాతా బృందం ఆధ్వర్యంలో మడికొండలోని ఏకశిల పాఠశాలలో మూఢనమ్మకాలపై శుక్రవారం రాత్రి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు నర్సింగరావు, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



దామెరలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి



ధర్మసాగర్‌లో..



కమలాపూర్‌లో..



ఎల్కతుర్తి : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సతీష్



శాయంపేటలో..

పరకాల : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలవ్యాప్తంగా అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. తొలుత బస్టాండ్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు బీఆర్ఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, దళితబంధు కమిటీ కన్వీనర్ సోదా రామకృష్ణ, వైస్ ఎంపీపీ మదుసూధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ పాలక్ డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడగా పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, కొత్తగూడెం బీజేపీ ప్రభారి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి అని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత, ఎస్సై మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి, బస్టాండ్ ఆవరణలోని ఆయన విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ తూర్పాటి సునీత, ఎస్సై జక్కుల పరమేష్, సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌గౌడ్, సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకర్, జెడ్పీటీసీ గరిగె కల్పన, వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, రైతుబంధు కోఆర్డినేటర్ రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము, దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సింగరాజుపల్లిలో యంగ్ డైనమిక్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించగా అధ్యక్షుడు బొచ్చు రాకేష్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజేష్, సభ్యులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ధర్మసాగర్, వేలేరు మండల కేంద్రాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ధర్మసాగర్ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, ఎంపీటీసీలు రొండి రాజు, జాలిగపు వనమాల, బొడ్డు శోభ, ఉపసర్పంచ్ బొడ్డు అరుణ, వివిధ పార్టీల నాయకులు బొడ్డు వాసుదేవ్, కొలిపాక రమేష్, గుర్రపు ప్రసాద్, చిలుక రవీందర్, శ్రీనివాస్, వేలేరు ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, మారపల్లి రవీందర్, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి, హైదర్, రఫీ, రవిపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

మండలంలోని పెద్దకోడెపాకలో అంబేడ్కర్ కీర్తి గీతాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఆ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 633లో గుడిసెల వేసి 100 రోజులు గడచిన సందర్భంగా వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మండల బాధ్యులు బత్తిని సదానందం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంలో అంబేడ్కర్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటంతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్‌లో భీంరావు యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ, రక్తదాన శిబిరం నిర్వహించారు. కమలాపూర్‌లో దళిత్ శక్తి ప్రోగ్రాం (డీఎస్పీ), మర్రిపల్లిగూడెంలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గూడూరులో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వివిధ పార్టీలు వేర్వేరుగా కార్యక్రమాలు చేశాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాణి, సీఐ బొల్లుమల్ల సంజీవ్, ఎస్సై సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అంబేడ్కర్‌కు చిత్రపటాలు, విగ్రహాలకు తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక, తదితరులు నివాళులర్పించారు.

నడికూడ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్శెట్టి చందు, మచ్చ రవీందర్, సర్పంచ్ ఊర రవీందర్ రావు తదితరులు నివాళులర్పించారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఎంపీపీ మధుమతి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కొండపర్తి గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు నాయకులు హాజరై నివాళులర్పించి మాట్లాడారు.



ఎల్కతుర్తిలో..



వేలేరులో..



ఐనవోలులో..



ఆత్మకూరులో..



నడికూడలో..

అంబేడ్కర్ స్ఫూర్తితో బీఆర్ఎస్ పాలన

శాయంపేట : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ అందించిన స్ఫూర్తితోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలన సాగిస్తోందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో హైదరాబాద్‌లో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుంచి శుక్రవారం ఉదయం భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ తిరుపతిరెడ్డి మాట్లాడారు. గత పాలకులు అంబేడ్కర్ ఆశయాలను తుంగలో తొక్కారని విమర్శించారు. స్వరాష్ట్ర సాధన అనంతరం అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ బడుగుల కోసం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల హామీలే కాకుండా పేదలు అడగకపోయినా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, తదితర పథకాలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని తెలంగాణా రాష్ట్ర రాజధానిలో ప్రతిష్టించడం ప్రపంచానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట : వాహనాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ



ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు గొడిశాల వినయ్‌గౌడ్, గొడిశాల చిట్టిగౌడ్, బోయినపల్లి దేవేందర్‌రావు, జూపాక జడ్సన్, అల్లకొండ రాజు, సాతూరి వెంకన్న, సాతూరి రాజమౌళి, సాతూరి శంకర్, బొంకూరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు వేయాలి

- ఆత్మీయ సమ్మేళనంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు : జీవితంలో సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడ్డ వ్యక్తులు సమాజ అభివృద్ధికి బాటలు వేయాలని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1991–92 విద్యాసంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన విద్యార్థులు మండల కేంద్రంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని వేడుకగా నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు తర్వాత నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. అంతా కలిసి భోజనం చేసి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. నాడు తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా శాలువాలతో సన్మానించుకున్నారు. అనంతరం పాఠశాలకు రూ.20 వేల విలువైన ర్యాక్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా మార్నేని రవీందర్‌రావు మాట్లాడారు.



నాటి గురువులు, పూర్వవిద్యార్థులు, మార్నేని

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు తోడ్పాటు అందిస్తే బాగుంటుందని సూచన చేశారు. సుమారు 30 ఏళ్ల కింద పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మళ్లీ కలుసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎం రంగారావు, ఉపాధ్యాయులు కిషన్‌రావు, రాజేందర్, దశరథం, పరిపూర్ణ, జ్యోతి, వెంకటమల్లు, వీరస్వామి, వేంకటేశ్వర్లు, పూర్వవిద్యార్థులు అద్దంకి కిరణ్‌కుమార్, ఆడెపు దయాకర్, మందపురి రాజబాబు, కిషన్‌రావు, నూర్దు మల్లారెడ్డి, బర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల భావజాలాన్ని వ్యాప్తి చేయాలి

కేయూ క్యాంపస్: శాస్త్రీయ విజ్ఞానం, ప్రగతిశీల భావజాలాన్ని వ్యాప్తి చేయాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు వి.రామచంద్రం, వై.వెంకయ్య, ఈసం నారాయణ సూచించారు. ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా హనుమకొండలో పబ్లిక్ గార్డెన్ నుంచి వాకింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. అక్కడినుంచి యూనివర్సిటీ స్పోర్ట్స్ గ్రౌండ్‌వరకు కార్యక్రమం కొనసాగింది. అనంతరం మైదానంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జార్జిరెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. సభలో పీడీఎస్‌యూ రాష్ట్ర బాధ్యులు మొగిలి వెంకటరెడ్డి, నర్సింహరావు,



మార్నింగ్ వాక్‌ను ప్రారంభిస్తున్న రామచంద్రం

భాషబోయిన వేణురాజ్, కేయూ బాధ్యులు శ్రావణ్, రంజిత్, శివ, ప్రవీణ్, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, పీడీఎస్‌యూ పూర్వ కార్యదర్శులు బండి కోటేశ్వర్‌రావు, తీగల జీవన్‌కుమార్, నాయకులు చంద్రమౌళి, రమేష్, నున్నా అప్పారావు, డాక్టర్ సాధు రాజేష్, ఎలకంటి రాజేందర్, వెంకటరమణ, పాలకుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓపీఎస్ కోసం రేపు బైక్ ర్యాలీ



మాట్లాడుతున్న సీపీఎస్ నాయకులు

నయీంనగర్: పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) సాధన కొరకు తలపెట్టిన బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కందుల జీవన్‌కుమార్, కొంపల్లి రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం ఏప్రిల్ 16 ఉదయం ఎంజీఎం కూడలి నుంచి ఏకశిల పార్కు వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ ఉంటుందని, అనంతరం, హనుమకొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లతో పాటు అన్ని సంఘాల బాధ్యులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్, కె.వెంకటస్వామి, వి.రాజేందర్, డి.శివకోటి, కృష్ణ, చల్లా శ్రీజ్యోతి, కె.శ్రావన్‌కుమార్, రఘుపతి, డాక్టర్ శ్రీలత, నాగరాజు, పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: ఈనెల 15న హనుమకొండలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ జేఏసీ చైర్మన్ డాక్టర్ ఉమాశంకర్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలోని గెస్ట్‌హౌస్ ఆవరణలో కేయూ జాక్ ఆధ్వర్యంలో ఆ కార్యక్రమ వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పందించటం లేదని విమర్శించారు. నిరుద్యోగ మార్చ్ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శనివారం మధ్యాహ్నం 3గంటలకు కేయూ ఎస్‌డీఎల్‌సీఈ క్రాస్ నుంచి నిరుద్యోగుల మార్చ్ ప్రారంభం అవుతుందని చెప్పారు. సమావేశంలో కేయూ



సమావేశంలో మాట్లాడుతున్న ఉమాశంకర్

జేఏసీ చైర్మన్ ప్రేమ్‌సుందర్, జాక్ కన్వీనర్ శ్రీశైలం, బాధ్యులు కాశీ, నవీన్‌యాదవ్, మారుతి, నరేష్, ప్రశాంత్, రాము, వినయ్, ప్రసాద్, రవి, మహిపాల్, వినయ్, వినయ్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షుడి ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా అనుమాల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సదానందం, బి.శ్రీనివాస్‌రావు, శ్యాంసుందర్, శ్రీనివాస్, బి.సునీల్, ఎండీ.జాఫర్, కె.భానుమూర్తి, మహబూబ్‌ఖాన్, కె.వెంకటేశ్వర్లు, రాములు గౌడ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

సహకరించడం కర్తవ్యం

హన్మకొండ అర్బన్: సమాజానికి సహకరించడం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య అన్నారు. నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంబేడ్కర్ భావనలు, రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో అవకాశాలు అందుకోలేకపోయిన వర్గాలకు అండగా నిలవడం.. అంబేడ్కర్‌కు నివాళి అన్నారు. కార్యక్రమంలో రామలీల, సదానందం, కళ్యాణ్ పాల్గొన్నారు.

నెట్‌లో హిమబిందు అర్హత

కేయూ క్యాంపస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్వహించిన నెట్ పరీక్షల్లో ఖిలా వరంగల్ మధ్యకోటకు చెందిన బండి హిమబిందు అర్హత సాధించారు. దేశవ్యాపితంగా 83 విభాగాల్లో ఈ టెస్టు నిర్వహించగా లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో హిమబిందు నెట్ పరీక్ష రాయగా, ఆల్ ఇండియా లెవల్‌లో ఓబీసీ విభాగంలో ఆమె అర్హత సాధించిన 30మందిలో ఒకరుగా నిలిచారు.

క్షుప్తంగా

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కాజీపేట రూరల్: ఆటో యూనియన్ సభ్యుడు డ్రైవర్ మంద రాజయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి రూ.43 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేసినట్లు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నరహరి, నాతి సత్యనారాయణ, నాయకులు శంకర్‌నాయక్, బొక్కస్వామి, పి.రవి, ఎండీ.నజీరుద్దీన్, సుధాకర్, రఫి పాల్గొన్నారు.

కళాశాలల టాపర్ పల్లవికి చేయూత

కాజీపేట: గతేడాది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గురుకుల కళాశాలల టాపర్‌గా నిలిచిన విద్యార్థి డప్పు పల్లవికి కాజీపేట 61వ డివిజన్ సిద్ధానగర్ బాబుక్యాంపులో కార్పొరేటర్ ఎలకంటి రాములు రూ.5వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కోటిలింగం, న్యాయవాది కుమ్మరి సాంబయ్య, జి.రమేష్, చంద్రమౌళి, మహేందర్, రమాదేవి పాల్గొన్నారు.

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

హన్మకొండ: అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరు పాటుపడాలని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కె.ఆర్.నాగరాజు సూచించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ చౌరస్తా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు శుక్రవారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, బందెల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో రక్తదాన శిబిరం

వరంగల్ అర్బన్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యాలయం ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి అడిషనల్ కమిషనర్ రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, ఇతర విభాగాల ఉన్నతాధికారులు, బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాకం సంతోష్‌కుమార్, తదితరులు రక్తదానం చేయగా, ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్ఓ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, జేఏసీ అధ్యక్షుడు గౌరీ శంకర్, నాయకులు ధర్మరాజు, గోల్కొండ శ్రీను, రాజారపు భాస్కర్, బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఖిలా వరంగల్: ముస్లిం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎంఏ.జబ్బార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం ఈద్గా మసీదులో తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేద మహిళలు, ముస్లిం మహిళలు, పారిశుధ్య మహిళలకు శుక్రవారం ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఎండీ.అమ్జద్, జన్ను సందీప్, తదితరులు పాల్గొన్నారు.

భట్టి పర్యటనను విజయవంతం చేయాలి

కాజీపేట: హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్‌ను పశ్చిమ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.అంకుస్ పిలుపునిచ్చారు. కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి కాలనీలో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీ.రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితమంతా పోరాటమే



హన్మకొండ చౌరస్తా: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ బాల్యం నుంచి తుదిశ్వాస వరకు పోరాటమే చేశారని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ సూచించారు. హనుమకొండ 5వ డివిజన్ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బీఆర్.అంబేడ్కర్, విశ్లేషకులు డాక్టర్ రాజ్ సిద్ధార్థ్, లెనిన్, కార్యదర్శి వంగల సుదర్శన్, కోశాధికారి పీసరి లక్ష్మణ్, రవికుమార్, రాజలింగం, గోకారపు శ్యాం, సారయ్య, గణేష్, వేణు పాల్గొన్నారు.